విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, జూన్ 2024

వైరస్‌తో దెబ్బతిన్న మునగ తోటలు

విశాలాంధ్ర-చాగలమర్రి : ఆరుగాలం కష్టించి పండ్లతోటలు సాగు చేసే రైతులకు ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో నష్టాన్ని చవిచూడాల్సివస్తోంది. మునగతోటల సాగు చేసిన రైతులు వైరస్‌తో దెబ్బతిని నష్టపోతున్నారు. శనివారం మండల కేంద్ర మైనచాగలమర్రిలోని కౌలురైతు నర్సయ్య రెండెకరాల పొలంలో మునగ తోటను సాగు చేశారు. మునగచెట్లను ఏడాది పాటు పెంచి పోషించారు. రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టి మునగ తోటను సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులు, తెగుళ్ల కారణంగా మునగ కాయలు దెబ్బతిని దిగుబడి రాక నష్టపోవాల్సి వచ్చిందని కౌలురైతు నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో ప్రత్యామ్నాయ పంట సాగుచేసేందుకు మునగచెట్లను తొలగించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు కోరారు.

చారిత్రాత్మక ప్రజా విజయం

విశాలాంధ్ర-అవుకు: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ సాధించిన విజయం ప్రజా విజయమని మండల ఆపార్టీ నాయకులు, గుడాల సోదరులు మురళీధర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో కూటమి విజయం సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో విఫలమయ్యారన్నారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 164 సీట్లు రావడం ప్రజాతీర్పుకు నిదర్శనమని అన్నారు. ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఇకనుంచి పరుగులు తీస్తుందని అన్నారు.

వివాహానికి హాజరైన బుడ్డా శైలజ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : మండలంలోని ఎస్పీజీ పాలెం చర్చిలో ఓ దినపత్రిక రిపోర్టర్ రవి బామ్మర్ది వివాహంలో పాల్గొని దంపతులిద్దరిని బుడ్డా శైలజ ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎస్సై నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్‌రెడ్డి, అబ్దుల్లాపురం బాష, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్, ఎస్పీలను కలిసిన ఎమ్మెల్యే జయసూర్య

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య శనివారం జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలపై వారితో చర్చించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు నందికొట్కూరు మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, పగిడ్యాల మండలం నాయకులు మహేశ్వర్ రెడ్డి, మిడుతూరు మండలం నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యులు వివరాలు అందించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులు తప్పనిసరిగా వివరాలివ్వాలని సీఈవో కేశవర్ధన్ తెలిపారు. శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సంఘంలోని సభ్యులు ఆధార్డ్, పాన్‌కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు మొబైల్ వివరాలను కార్యాలయంలో అందించాలన్నారు. సభ్యుల వివరాలను సొసైటీ ఆన్లైన్లో చేస్తున్నామని సభ్యులు పత్రాలు అందించి సహకరించాలన్నారు. వివరాలకు 996698 6297 సంప్రదించాలన్నారు.

అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా..!

విశాలాంధ్ర-అవుకు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అన్నారు. ఆకుమల్ల వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యుల ఆహ్వాన మేరకు పాస్టర్‌జ్ఞాన సౌర్య ఆధ్వర్యంలో అవుకు పట్టణంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు సంఘం చర్చి ప్రారంభోత్సవ వేడుకల్లో పట్టణ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలతో కలిసి విగ్నేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు, కులమతాలకు, ఆలయాల అభివృద్ధి చేసే కార్యక్రమంలో తనవంతు కృషి ఎప్పటికీ ఉంటుందన్నారు. ప్రజల కులమతాలకు అతీతంగా స్నేహభావంతో మెలగాలన్నారు. తనకు ఎలాంటి కులమత బేధాలు లేవని పార్టీలతో సంబంధం లేకుండా ఎవరైనా తనవద్దకు వచ్చి వారి సమస్యలు తెలుపవచ్చని ఆ సమస్యలు తీర్చేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి

విశాలాంధ్ర-చాగలమర్రి : చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్‌వాడీ కార్యకర్త, ఏఐటీయూసీ నాయకురాలు చంద్రకళ అన్నారు. శనివారం పట్టణంలోని 17వఅంగన్‌వాడీ పరధిలో అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్‌వాడీ బడిబాటకార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో రెండున్నర ఏళ్లు పైబడిన చిన్నారులను చేర్పించాలని కోరారు. అందరికి ఆదర్శం అంగన్‌వాడీ కేంద్రం అనే నినాదం చేస్తూ తల్లి దండ్రులకు, అంగన్‌వాడీ ప్రాము ఖ్యతను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి చెప్పడం జరిగిందన్నారు. మూడేళ్లు వచ్చాక పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా, అనవసర ఖర్చులు పెంచుకోకుండా, ప్రభుత్వం సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మానసికంగా దృఢత్వం పొందేల, సామాజిక విలువలు అలవర్చుకునేలా ఆట పాటలతో, ఆహ్లాదంగా చక్కటి విద్యా బుద్ధులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సహాయకురాలు సుజాత, ఆశా కార్యకర్త శివలక్ష్మి, చిన్నారులు పాల్గొన్నారు.

మృతికి నివాళ్లర్పించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని తెలుగుపేట కాలనీలో అనారోగ్యంతో నాగార్జున (28) మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీసీ ఇందిరమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళ్లర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

జనసేన ఆధ్వర్యంలో నాయకులకు ఘనసన్మానం

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల ఎమ్మెల్యేగా గెలిచిన ఫరూక్‌కు టీడీపీ కార్యాలయంలో జనసేన పార్టీ తరుపున రాచమడుగు చందు, సుందర్, గురుల ఆధ్వర్యంలో నంద్యాల జన సైనికులు జనసేన పార్టీ ఆఫీస్ నుండి బైక్ ర్యాలీగా ఫరూక్ కార్యాలయం, రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి కార్యాలయం వెళ్లి కేక్‌కట్ చేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ నంద్యాల ఎంఎల్‌ఏగా ఎన్ఎండీ ఫరుక్ గెలిచి రికార్డు సృష్టించారని, రాబోయే రోజుల్లో నంద్యాలను మరో అమరావతి చేసుకుందామని వైసీపీ రాక్షస పాలన, రౌడీయిజం నుండి ప్రజలకు విముక్తి కలిగిద్దామని, అదేక్రమంలో మనోళ్లు సైతం నంద్యాలలో రౌడీయిజం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ఓటు చీలనివ్వను అన్న విధంగానే టీడీపీ, జనసేన, బీజేపీలను ఒక తాటి మీదకు తెచ్చి అత్యధిక మెజారిటీతో గెలిచి, ఎన్డీఏ ప్రభుత్వము ఏర్పాటుకు కృషి చేసిన నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ముఖ్యంగా జనసేన నిలుచున్న 21 ఎమ్మెల్యే, రెండు ఎంపీ సీట్లలో వందశాతం స్ట్రైక్ రేట్‌తో గెలుపొందడం ఇండియాలోనే కాక వరల్డ్ రికార్డు అన్నారు. నంద్యాలను అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులలు పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

బస్టాండ్‌లో మరుగుదొడ్ల నిర్వహణ పేరుతో దోపిడీ-సీపీఐ

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: నంద్యాల ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించినమరుగుదొడ్లను కాంట్రాక్టర్లకు అప్పగించడంతో నిర్వహణ పేరుతో ప్రయాణికులను దోచుకుంటున్నారని, తక్షణమే ఈ దోపిడిని అపాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సహాయ కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ పట్టణకార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ బస్టాండ్‌లో ఆర్టీసీ యాజమాన్యం మరుగుదొడ్లు నిర్మించి టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు. కానీ కాంట్రాక్టర్లు ఆర్టీసీ వారు టెండర్ లో నిర్ణయించిన రేటు ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా ప్రజలను, ప్రయాణికులను దోచుకుంటున్నారన్నారు. మూత్ర విసర్జనకు రూ.5, మలవిసర్జనకు రూ.10లను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మరుగుదొడ్డి బయట ఏర్పాటు చేసిన బోర్డుపైన మల విసర్జనకు రూ.5, మూత్ర విసర్జనకు ఎలాంటి రుసుం లేదని రాశారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రయాణికులు కాంట్రాక్టర్‌ని నిలదీయగా దురుసుగా ప్రవర్తించాడని, ఈ విషయాన్ని డీఎం దృష్టికి తీసుకు పోతామని తెలుపగా దిక్కున్న వారికి చెప్పుకోండంటూ డీఎం మాకు అనుమతి ఇచ్చారంటూ బెదిరిస్తున్నారన్నారు. మూడు రోజుల క్రితం ఒక మహిళ మీడియా వారిని పిలిచి ఏ రకంగా దోపిడీ జరుగుతుందో ప్రచారం చేసిన డీఎం దృష్టికి తీసుకుపోయిన నేటికీ వారి ప్రవర్తన మారలేదని అలాగే డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే డీఎంవారిపై చర్యలు తీసుకోవాలని, లేనియెడల సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రయాణికులతో కలిసి మరుగుదొడ్లకు తాళాలు వేసి నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంక్షేమమే ప్రభుత్వ బాధ్యతగా తీసుకోవాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంక్షేమమే నూతన ప్రభుత్వ బాధ్యతగా తీసుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివ శంకర్ కోరారు. శనివారం చాగలమర్రి పట్టణం లోని ఎస్టీయూ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మస్తాన్ బాష ఆధ్వర్యంలో సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారా చంద్ర బాబుగారి నాయకత్వాన ఏర్పాటు అవుతున్న నూతన ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే గా ఎన్నికైన భూమా అఖిలప్రియకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ ఉపాధ్యాయుల, ఉద్యోగ, పెన్షనర్ల సంక్షేమం విస్మరించి అధోగతి పాలైందన్నారు. నూతన ప్రభుత్వంలో భాగమైన ఉపాధ్యాయ,ఉద్యోగ, పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమస్యలు పరిశీలించి బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని, పీఆర్సీ ఆలస్యం అవుతున్నందున ఐఆర్ ప్రకటించాలని కోరారు. 117జీవో రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొనిరావాలని, నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుస్తూ మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. నూతన ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ బాష, మండల ప్రధాన కార్యదర్శిసుబ్బారావు, ఆర్మిక కార్యదర్శి హుస్సేన్, మాజీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, అంబటి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఆర్థిక కార్యదర్శి గురుచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

10న చలో సిద్దేశ్వరం వియవంతం చేయండి- బొజ్జా దశరథరామిరెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల : రాయలసీమ కరువు పరిష్కారానికి, శ్రీశైలం ప్రాజెక్టు జీవిత కాలం పెరగడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో సిద్దేశ్వరం అలుగు 8వ వార్షికోత్సవ కరపత్రాలను సమితి కార్యవర్గ సభ్యులు విడుదల చేసారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం రాయలసీమ అభివృద్ధికి అనేక హక్కులను కల్పించినప్పటికీ ఈ హక్కులను అమలు పరచడం అటుంచి, గతంలో ఉన్న నీటిహక్కులను కూడా పాలకులు విస్మరించి రాయలసీమకు ద్రోహం చేస్తున్న నేపథ్యంలో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వేలాది మంది రైతులతో మే 31, 2016న రాయలసీమ ప్రజా సంఘాలు నిర్వహించాయని ఆయన గుర్తు చేశారు. ఈ చారిత్రాత్మక రాయలసీమ ఉద్యమ నేపథ్యంలో పాలకులు రాయలసీమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధాన రాజకీయ పార్టీలు రాయలసీమ అంశాలను తమ తమ మ్యానిఫెస్టోలలో ప్రకటించాయని, పాలకులు 10 ఏళ్లుగా ప్రకటనలతో, కంటి తుడుపు చర్యలతో రాయలసీమను మోసం చేశారని ఆరోపించారు. దీంతో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పురోగతి సాధించకపోగా, సాగునీటి నిర్మాణాలు శిధిల నిర్మాణాలుగా నేడు దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మన సాగునీటి హక్కులకు కేంద్రం అక్టోబర్ 2023లో తీసుకొచ్చిన గజట్ నోటిఫికేషన్‌తో గండి కొడుతున్నా, పాలక, ప్రతిపక్షాలు నోరు మెదపక రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు హక్కుగా ఉన్న నీటిని పొందకుండా ఉండే పరిస్థితిని కలగజేస్తున్నాయని విమర్శించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 8వ వార్షికోత్సవం సందర్భంగాతమ డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 41 శాతం భూభాగం ఉన్న రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో 41శాతం నిధులు కేటాయించడంతో పాటు, రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రాంతంతో సమానంగా రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో మరో 20 శాతం నిధులను అదనంగా కేటాయించాలని, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండసాగు నీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలి. విభజన చట్టం ప్రకారం దుమ్ము గూడెం నాగార్జునసాగర్ టెల్పాండ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి, తద్వారా ఆదా అయిన కృష్ణా జలాలను పై ప్రాజెక్టులకు అందించాలని, రాయలసీమలో చట్టబద్ధమైన నీటిహక్కులు పరిరక్షిస్తూ, వాటి సంపూర్ణ వినియోగానికీ ప్రాజెక్టుల సక్రమ నిర్వహణకు కావలసిన గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, ఆర్డిఎస్ కుడి కాలువ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, రాయలసీమ ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని, కల్వకుర్తి-నంద్యాల హైవేలో భాగంగా కృష్ణానదిపై నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జ్‌బదులు రోడ్-కం-అలుగు నిర్మించేటట్లుగా కేంద్ర ప్రభుత్వాన్ని నూతన ప్రభుత్వం ఒప్పించాలని, పాలనా వికేంద్రీకరణలో భాగంగా చేపట్టాల్సిన హైకోర్టు, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ అనేక రాష్ట్ర స్థాయికార్యాలయాలు, కార్పొరేషన్ కార్యాలయాలు రాయలసీమలో ఏర్పాటు చేయాలని, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ, గుంతకల్ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, అనంతపూర్‌లో ఎయిమ్స్, చిత్తూరు జిల్లాలో బీహెచ్‌ఈఎల్ తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో సాధించాలని, రాయలసీమ సమాజం ఇప్పుడు మేలుకోకపోతే రాయలసీమ భవిష్యత్తు అంధకారంలోకి పోతుంది. రాయలసీమ త్రాగునీటి అవసరాలకు, సాగునీటి అవసరాలకు, పరిశ్రమల అవసరాలకు నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో భావితరాలు రాయలసీమలో నివసించడానికి, యువతకు ఉద్యోగాలకు మొత్తం మీద రాయలసీమ భవిష్యత్తుకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జూన్ 10, 2024న చేపడుతున్న సిద్దేశ్వరం అలుగు 8వ వార్షికోత్సవంలో పెద్ద ఎత్తులో విద్యార్థులు, యువత, రైతులు కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగస్తులు, వివిధ వృత్తుల నిపుణులు, ప్రజలు పాల్గొని రాయలసీమ ఉజ్వల భవిష్యత్తుకు పాలకులపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, రాఘవేంద్రగౌడ్, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి పట్ల ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం భూమా అఖిలప్రియ కార్యాలయంలో రామోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పత్రికా రంగంలో కొత్త వరవడిని చేయగలిగిన సత్తా రామోజీరావుకే కలిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్‌బాష, మాజీ జెడ్పిటిసి చాంద్‌భాష, భాస్కర్ యాదవ్, రామాచారి తదితరులు పాల్గొన్నారు. రామోజీరావుకు అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

బనగానపల్లె: పాత్రికేయ రంగంలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడమే కాకుండా, జీవితాంతం తెలుగు ప్రజల క్షేమం కోసం పరితపించిన అక్షరరుషిరామోజీ గ్రూపుసంస్థల అధినేత, పద్మ విభూషణ్ రామోజీరావు మరణం తెలుగు ప్రతికా, మీడియా రంగానికి, యావత్ దేశానికే తీరని లోటని ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఆయన మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ టైమ్‌లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన సాహసి రామోజీ అని కొనియాడారు. టీడీపీ ఆవిర్భావం వెనుక రామోజీరావు సహకారం ఎప్పటికీ మరువలేమని ఆయన అన్నారు. ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టి తన ప్రతిభాపాటవాలతో అంచెలంచెలుగా ఎదిగి పత్రికాధిపతిగా, మీడియా అధినేతగా అహర్నిశలు తెలుగు ప్రజల హితాన్ని కాంక్షించిన గొప్ప వ్యక్తి రామోజీ అని అన్నారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేలాదిమందికి ఉపాధి కల్పించడమే కాకుండా పత్రిక, సినీ, వ్యాపార రంగాల్లో తనదైన ముద్రవేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ అని అన్నారు. రామోజీ కుటుంబసభ్యులకు సంతాపం వ్యక్తం చేసారు.

చాగలమర్రి : రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాష అన్నారు. శనివారం చాగలమర్రిలోని మహబూబ్ థియేటర్ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ రామసుబ్బయ్య యాదవ్, కొలిమి హుసేన్‌వలి, మౌళాలి, హనీఫ్, ఖలీల్, రమేష్, జెట్టి నాగరాజు, వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రతాప్, టైలర్ ఖాధర్, ముల్లా గఫార్, అజీం, నాగూర్, మురళి, శ్యాబుల్, జోసప్, ఆచారి, ఫయాజ్, ఖాజా, బాలకృష్ణ, రఫి, జెట్టి సురేష్, ఫరూఖ్ లు పాల్గొన్నారు.

బనగానపల్లె: ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్‌లోని బీసీ రాజారెడ్డి

అక్షర యోధుడికి పలువురి కన్నీటి నివాళులు

కార్యాలయంలో రామోజీరావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాశీంబాబు, కైప రఘునాథ్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, అత్తర్ కలాం తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరనిలోటని టీడీపీ వెలుగోడు మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం నందు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు మొమిన్ రసూల్, హుసేన్‌బాష, హిదాయత్ అలీఖాన్, సీనియర్ నాయకులు అమీర్ హంజ, పట్టణ అధ్యక్షుడు ఖలీల్‌ఖాన్, మోతుకు రు టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, రామ నాయుడు, చిన్న సామన్న, సూరి, కృష్ణా రెడ్డి తదితర నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆత్మకూరు టౌన్: రామోజీ రావు ఆకస్మిక మరణం పట్ల పట్టణంలో టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి టీడీపీ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ రాజా రెడ్డిలు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమలాపురం మాజీ సర్పంచ్ రవీంద్ర బాబు, సిద్ధపల్లె మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, శంకర్ శర్మ, సుబ్బా రాజు, వెంకట్రాముడు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరనిలోటని టీడీపీ మండల కో-ఆర్డినేటర్ మాజీ సర్పంచ్ శివ రామిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు ఆయన ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అందే రాము, చిన్నపరెడ్డి, డిష్ గోపాల్, బొట్టుస్వామి, టైలర్ రాముడు, హుస్సేన్, మల్లికార్జున యాదవ్, కొండయ్య, ఆఫీస్ గోపాల్, మందా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావుఅస్తమయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆయన ఆత్మకు శాంతి కలగాలని రబ్బాని బ్రదర్స్ మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని రబ్బాని కాంప్లెక్స్ నందు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రబ్బానీ బ్రదర్స్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. అక్షర యోధుడుగా రామోజీ తెలుగు రాష్ట్రాలకు దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. డా.కాటేపోగు రాజు మాదిగ, రిటైర్డ్ ఎస్సై జాన్, మారుతి నగర్ టీడీపీ నాయకులు అయ్యన్న, శ్రీనివాసులు, పసుల శ్రీనివాసులు నాయుడు, కాలాకర్ తదిరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి తీరని

లోటని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కూడాల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఆకుల చిన్న వెంకటసుబ్బయ్య, నరసింహులు, బుడ్డా మల్లీశ్వరరెడ్డి, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంకులో ప్రమాదం

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు విద్యుదాఘాతంతోనే ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

చంద్రబాబును సీఎంగా చేయాలనేదే నా లక్ష్యం

విశాలాంధ్ర-నంద్యాల : చంద్రబాబును సీఎంగా చేయాలన్నదే తన లక్ష్యమని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ భారీ మెజారిటీతో గెలవడంతో ఆయన కార్యాలయంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన పీడ జూన్ 4తో వదిలిపోయిందని, ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీలతో గెలిపించుకున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తారన్నారు. రాష్ట్రంలోని మైనార్టీలు ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో కృషి చేశారని, గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిదని, మైనార్టీలంతా కలిసి ఎన్డీఏ కూటమిని గెలిపించిన ప్రతి ఒక్కరికి టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనారిటీలు ముస్తక్ అహ్మద్‌ను కలిసి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 09, జూన్ 2024

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతికి సంతాపం- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత,పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో శనివారం తుది శ్వాస విడిచారని, వారి అకాల మరణానికి సీపీఐ కర్నూలు జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. రామోజీరావు తెలుగుభాషా సంస్కృతి, అభ్యున్నతికి ఈనాడు దినపత్రిక ద్వారా పెద్దపీట వేశారని గుర్తుచేశారు. సహజ పదకోశాలతో అన్యాయానికి గురవుతున్న అనేక మంది ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పత్రిక ద్వారా అవిరాళంగా కృషి చేశారన్నారు. ముఖ్యంగా అన్నదాత అనేమాసపత్రిక తీసుకొని రావడం ద్వారా వ్యవసాయ రంగంలో అనేక మెలకువలు చూపి అక్షర నిరాజనం చేశారన్నారు.పత్రికా ద్వారానే కాకుండా దేశంలోనే అన్ని భాషలలో వార్తా సంస్థలను స్థాపించి తెలుగు ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలియజేశారన్నారు.దేశంలోనే అందమైన రామోజీ ఫిలిం సిటీని నిర్మించాడని ఈటీవీ ప్రసారమయ్యే పాడుతా తీయగాలి అనే కార్యక్రమం ద్వారా అనేకమంది గాయకులకు మంచి జీవితాన్ని అందించాడన్నారు.అలాంటి రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాలకు,దేశానికి తీరని లోటన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నాడు.

ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-ఆదోని రూరల్: కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్‌టిఓ అదనపు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసి. సుంకన్న కోరారు.శనివారం ఎస్టియు ఉభవన్లో రాష్ట్ర కౌన్సిలర్ మహాదేవప్ప అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏంసి.సుంకన్న మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎలక్షన్లో ఆరోగ్య కారణాల రీత్యా గైర్హాజరైనా ఉపాధ్యాయులను వెంటనే సస్పెన్షన్ను ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి అమలు పరిచేలోగా మధ్యంతర ఉధృతిని ప్రకటించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్టీయూ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి గోపాల్, ఆదోని మండల అధ్యక్ష,కార్యదర్శులు రామకృష్ణ,సుధాకర్ బాబు, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రవి,భీమరాజు తదితరులు ఉన్నారు.

మీడియా రంగంలో రామోజీరావు సేవలు మరువలేనివి టీజీ వెంకటేష్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో రామోజీరావు చేసిన సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక మౌర్య ఇన్ లోని ఆయన కార్యాలయంలో రామోజీరావు మృతికి సంతాపంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం సైకిల్ మీద తిరిగే సామాన్య వ్యక్తి మీడియాలో ప్రవేశించి మీడియా రంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా రామోజీరావు గుర్తింపు పొందారన్నారు. సామాన్య వ్యక్తి స్థాయి నుంచి ప్రపంచం మొత్తం గుర్తుంచుకునే వ్యక్తి స్థాయికి చేరుకోవడం వెనక ఆయన కష్టం ఎంతో ఉందన్నారు. పత్రిక ద్వారా విద్యార్థులకు, రైతులకు, కార్మికులకు, వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు ఎంతో విలువైన సమాచారంతో సలహాలు, సూచనలు ఇచ్చేవారని టీజీ వెంకటేష్ అన్నారు. అలాగే రాజకీయాల్లోకి వచ్చిన ప్రజా నాయకులకు ప్రజల అవసరాలను తెలియజేస్తూ ప్రజలకు సేవ చేసేందుకు అవసరమైన సూచనలు అందించడంలో ఎప్పుడూ ముందుండేవారని రామోజీ సేవలు టీజీ కొనియాడారు. తెలుగు మీడియా రంగానికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన రామోజీరావు మనమధ్యన లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు మాత్రం ఎప్పటికీ ఉంటాయని టీజీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, పామన్న మాజీ కార్పొరేటర్లు గున్నా మార్క్, బాబు రాజ్ టీజీవి ట్రేడ్ యూనియన్ నాయకులు వాయు గండ్లసుబ్బారావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ఆదోని : ఉండవల్లిలోని మంగళగిరి ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఎన్నికల ఫలితాల అనంతరం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పార్టీఅధికారంలోకి రావటం కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆదోనిలో కూటమి పొత్తులో భాగంగా బీజేపీ అభ్యర్థిని గెలిపించుటకు కృషిచేసిన నాయకులు, కార్యకర్తలు ఆదోని నియోజకవర్గం ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదోనిలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు,అరాచకాలపై జరిగిన దాడుల ప్రస్తావన వచ్చిందదే సందర్భంలో ఆదోని అభివృద్ధి పథంలో నడిపే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించడం జరిగింది. నారా లోకేష్‌ని కలిసిన వారిలో యువ, నాయకులు మారుతి నాయుడు, పోలినేని సూర్యనారాయణ, వినయ్ లోకేష్ రఘు రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రైవేట్..కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అక్షరాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర తెలిపారు. శనివారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం డొనేషన్ వసూలు చేయకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు అక్రమంగా దండుకుంటున్నారని విమర్శించారు. ఇంతదోపిడీ జరుగుతున్న విద్యాశాఖ అధికారులు దున్నపోతు మీద వర్షం కురిసే విధంగా వ్యవహరిస్తున్నారని వారి తెలిపారు. మరోపక్క స్టేషనరీ,యూనిఫామ్, పుస్తకాల పేరుతో మరో దోపిడీ చేస్తున్నారని ఈదోపిడీ అడ్డుకట్టు వేయకపోతే విద్యార్థుల తల్లిదండ్రులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి విద్యాశాఖ అధికారులు అలాంటి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖాదర్, సమీర్, దస్తగిరి, మల్లి, సూరి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోసిగి: మండల పరిధిలోని దుద్దిగ్రామానికి చెందిన ఎండపల్లి చిన్న మూకయ్య, నాగేంద్రమ్మ దంపతులకు చెందిన గుడిసె శనివారం విద్యుదాఘాగానికి గురై కాలి బూడిదయింది. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యుల ఒంటిపై ఉన్న బట్టలు తప్పా అన్ని కాలిపోయాయి. ఇంట్లో ఉన్న నాలుగు క్వింటాల బియ్యం, రూ.50 వేల నగదు, దుస్తులు, వంట సామాగ్రి, టీవీ పూర్తిగా కాలిపోయాయి. బాధిత కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన బళ్లారి ప్రదీప్ కుమార్, కిషోర్ కుమార్ తమ మిత్రులతో కలిసి రూ. 5 వేల నగదు, 50 కేజీల రేషన్ బియ్యం, ఐదు జతల దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. జరిగిన సంఘటనపై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుస్సానీ, రమేష్, వీరేష్, అంజనేయ, బొడ్డయ్య, భీమరెడ్డి, మూకయ్య, రామకృష్ణ, కామవరం వెంకటేష్, కోసిగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజానికి రామోజీరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-పెద్దకడబూరు: జర్నలిజానికి రామోజీరావు చేసిన సేవలు మరువ లేనివని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఆయన స్వగృహంలో ఈనాడు అధినేత రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికరంగానికి రామోజీరావు చేసిన కృషిని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏసేపు, మీసేవ ఆంజనేయ, తిక్కన్న, అంజి, నరసన్న, మహ్మద్, సిద్ధ, జైపాల్, ఇమ్మానియేలు, రామన్న, నాగరాజు, శ్రీనివాసులు, సుధాకర్, సందీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖిలప్రియ విజయం..అహోబిలానికి పాదయాత్ర

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా భూమా అఖిలప్రియ ఘన విజయం సాధించడం పట్ల మండల నాయకులు బోరెడ్డి నర్సిరెడ్డి సోదరుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి అహోబిలం శనివారం క్షేత్రానికి పాదయాత్ర చేపట్టారు. టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ అఖిలమ్మ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే తాము అహోబిలానికి పాదయాత్రగా వస్తామని మొక్కుకున్నామన్నారు. నరసింహ స్వామికి తమ మొక్కుబడి నెరవేర్చుకునేందుకు ఈరోజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈకార్యక్రమం చేపట్టామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పాటు ఉయ్యాలవాడ మండలాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు అఖిలమ్మకు ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో బోరెడ్డి దస్తగిరిరెడ్డి, భరతసింహారెడ్డి, బోరెడ్డి భరత్ సింహ రెడ్డి, నరసింహ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, ఒగురు సునీల్, మావిళ్ల శేఖర్, దూదేకుల దస్తగిరి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఆకుల చిన్న వెంకటసుబ్బయ్య, లాలమ్మగారి జయకాంతు, కానాల నాగేశ్వారరెడ్డి, నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదు

కార్యకర్తలకు అండగా ఉంటాం-విష్ణువర్ధనరెడ్డి, దస్తగిరి

విశాలాంధ్రబ్యూరో-కర్నూలు : ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని టీడీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని టీడీపీ సీనియర్ నేత విష్ణువర్ధనరెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.అంతకుముందు ఈనాడు అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలులు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి గ్రామంలో వైసీపీ నాయకులు దాడి చేసి సుమారు ఆరుగురిని గాయపరచడం దుర్మార్గమన్నారు.కోడుమూరు వైసీపీ నాయకులు కోట్ల హర్షవర్ధనరెడ్డి ప్రోత్సాహంతో దాడులు జరిగాయన్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజుకు ఓట్లు వేయడం, వైసీపీ ఘోర పరాజయం చెందడంతో దానిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు టీడీపీ నాయకులపై దాడులకు తెగపడుతున్నారన్నారని విమర్శించారు. దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని, వారి ప్రాణాలకు తనప్రాణం అడ్డువేసి కాపాడుకుంటానన్నారు. ఈ దాడిలో గాయపడిన వారు గ్రామానికి పోవడానికి భయపడుతున్నారని ఈవిషయంపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు.

వైసీపీ నేతలు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చుపెడతామంటే సహించేది లేదన్నారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు చేసి వారే గాయపరచుకొని టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై రాష్ట్రప్రభుత్వంకు తెలియచేస్తామని దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

కుటుంబ కలహాల పరిష్కారానికి దిశ ఫ్యామిలీ కౌన్సిలింగ్-దిశా డీఎస్పీ జె.బాబు ప్రసాద్

విశాలాంధ్ర- కర్నూలు : కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్.విజయ రావు, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌ల ఆదేశాల మేరకు కర్నూలు దిశ పోలీసు స్టేషన్‌లో కర్నూలు దిశా డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన ఆరు కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించి డిఎస్పి మాట్లాడారు. ఇందులో రెండు కుటుంబాలు రాజీ అయ్యాయి.వారికి కుటుంబ గొడవలు, భార్యాభర్తల సమస్యలు మరియు ఇతర మహిళా సంబంధిత ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థవంతంగా కౌన్సిలింగ్ నిర్వహించేందుకు పలు కీలక సూచనలు చేశారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు తీసుకుంటున్నామని, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమవుతున్న నేపథ్యంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ చాలా ముఖ్యమైందని డీఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళా ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూనే అంకితభావంతో పనిచేసి సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చూడాలని సిబ్బందికి డిఎస్పీ సూచించారు.దిశా సీఐలు, ఎస్సైలు, కౌన్సిలింగ్ నిపుణుడు రిటైర్డ్ లెక్చరర్ సత్యనారాయణ, అడ్వకేట్స్ కావేరి, సైకాలజిస్ట్ లెనిన్‌బాబు పాల్గొన్నారు.

అన్ని కులాలను కలుపుకొని అభివృద్ధి చేస్తాం-రాఘవేంద్రరెడ్డి

విశాలాంధ్ర-కోసిగి : మంత్రాలయం నియోజకవర్గంలో అన్ని కులాలను కలుపుకుని అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో మండల స్థాయి కార్యకర్తలతో అధ్యక్షులు జ్ఞానేష్, టీడీపీ యువ నాయకులు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచు ముత్తురెడ్డి, రామిరెడ్డిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల పుట్టినిల్లైన మంత్రాలయం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పార్టీ తరపున టికెట్ కేటాయిస్తే బీసీలే వెన్నుపోటు పొడిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఇలా మనస్పార్థాలు పెట్టుకోకుండా అన్ని కులాలను కలుపుకొని సర్పంచ్ , ఎంపీపీ ఎలక్షన్లలో విజయం సాధించి ఆ తర్వాత వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థిని ఆశీర్వదించాలన్నారు. గ్రామాల్లో నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం , రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం మరియు మిత్ర పక్షమైన జనసేనలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి రామకృష్ణ ,జక్కనగేని. వెంకటేశ్వర్లు , బిజెపి రాముడు , వక్రాని.వెంకటేశ్వర్లు , జనసేన హనుమేష్ ,ముస్లిం మైనారిటీ నాయకులు గౌస్ , ఖలందర్ , ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి సేవ చేస్తా- జనసేన ఇన్‌చార్జ్ లక్ష్మన్న

విశాలాంధ్ర-మంత్రాలయం: మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి లక్ష్మన్న ఇంటి ఆవరణలో మంత్రాలయం నియోజవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్లోనూ కేంద్రంలోనూ ఘనవిజయం సాధించినందుకు సంబరాలు జరుపుకున్నారు. మంత్రాలయం జనసేనపార్టీ ఇన్చార్జి వాల్మీకి లక్ష్మన్నను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జనసేన పార్టీ ఇన్చార్జి లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈనెల 12న ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రభుత్వంలో జనసేన పార్టీ భాగస్వామి అయినందువల్ల మంత్రాల నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు నాయకులకు అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు నేను అండగా ఉంటానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు కూడా అండగా ఉంటారని నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గం లోని సమస్యలు కానీ, గ్రామాల సమస్యలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలు పార్టీ అగ్ర నాయకత్వానికి దృష్టికి తీసుకెళ్తానని లక్ష్మన్న భరోసా ఇచ్చారు. నియోజకవర్గం లోని జనసేన నాయకులు, కార్యకర్తలు ఎవరు ఆదర్య పడాల్సిన అవసరం లేదని రానున్న ఐదేళ్ల కాలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పెద్దకడబూరు మండల నాయకులు గణేష్, కోసిగి మండల నాయకులు వీరారెడ్డి, మంత్రాలయం మండల నాయకులు ఏసోబు, కౌతాళం మండల్ నాయకులు సుమిత్రలు ప్రసంగించారు. మరియు జనసేన ముఖ్య నాయకులు ముని, అబ్రహం, మొదలైన నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు చిన్న, వెర్రి స్వామి, రాజు, రజబ్, శాంతి,ఉమేష్ అయ్యప్ప, గోపాల్, శివరాజ్, గోపాల్, హనుమంతు, వసీం, లింగప్ప మరియు పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కల్లూరు: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని ఆయన స్వగృహంలో కలిసి పూలమాలతో శనివారం ఈ సందర్భంగా ప్రశాంత్ మాదిగ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కర్నూలు జిల్లాలో కొత్తగా ఎన్నికైన మాదిగ జాతి ముద్దుబిడ్డ, జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని ఆకాంక్షించారు. ఈకార్య క్రమం లో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్, జిల్లా నాయకులు మల్లేపోగు మహేష్, సి.బెళగల్ మండలం జైభీమ్ నాయకులు ఈరపోగు సురేష్, రాముడు, వినయ్, పోలకల్ గ్రామ నాయకులు సుధాకర్, భీమన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతికి సంతాపం

విశాలాంధ్ర-కర్నూలు: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. పత్రికా రంగం, సాహిత్యం, సినీ, టివిరంగాల్లో తనదయిన ముద్రవేసి విశిష్ట సేవలందించారు. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని కె. రామాంజనేయులు తెలియజేసారు.

మేయర్ పదవి కార్పొరేటర్ పరమేష్‌కు ఇవ్వాలి

- మదాసికురువ/మదారికురువ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న
- రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్
- పజా పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు కె.బలరాం
- కర్నూలు ప్రజా,యువజన,విద్యార్థి సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-కర్నూలు: కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని 8వ వార్డు కార్పొరేటర్, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కురువ పరమేష్‌కు కేటాయించాలని మదాసి కురువ, మదారికురువ హక్కుల పోరాట సమితి రాష్ట్రఅధ్యక్షులు సుంకన్న మదాసి కురువ, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, ప్రజా పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు కె.బలరాం, రాయలసీమ యువజన పోరాట సమితి రాష్ట్రఅధ్యక్షులు వీవీనాయుడులు డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని స్థానిక బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు, దాడులు, చిత్రహింసలు ఎదుర్కొని టీడీపీ జెండా భుజాన మోసిన నిఖార్సయిన టీడీపీ నాయకుడు కురువ పరమేష్ అన్నారు. కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ ముఖ్య అనుచరుడిగా ఉంటూ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలతో సత్సంబంధాలు కలిగిన కార్పొరేటర్ పరమేష్ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును,కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌ను గెలిపించుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. నాయకులందరితో సంబంధాలు కలిగి ఉండటం గతంలో నుండి టీడీపీ కర్నూలు మేయర్ బీసీలకు కేటాయించిందని, ఈ పర్యాయం పార్టీకోసం అహర్నిశలు పనిచేసిన బీసీ సామాజికవర్గానికి చెందిన కార్పొరేటర్ పరమేష్‌కు మేయర్ పదవిని కేటాయించి, కర్నూలు నగరాన్ని అభివృద్ధి పథంలో నడపాలని వారు కోరారు. కార్యక్రమంలో కురువ జయప్రకాష్, సురేంద్ర, అశోక్, సీతారాముడు, భీమన్న, లక్ష్మన్న, దొడ్డి మేకల కురువ తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రంలలో రాయితీపై వేరుశనగ, కందులు, కొర్రలు అందుబాటులో ఉంటాయి. రాయితీపై విత్తనాలు కావలసిన రైతులు గ్రామంలోని రైతుభరోసా కేంద్రాలను సంప్రదించి తీయనుకోగలరని వ్యవసాయశాఖ అధికారి అక్బర్‌బాషా తెలిపారు. వేరుశనగ విత్తననాణ్యతను పరిశీలించారు.రాయితీ పోగా రైతు చెల్లించవలసిన వివరాములు వేరుశనగ కె6 రకం రూ.5,700 (క్వింటానికి), కందులు రూ.392 (4 కేజీలు), కొర్రలు రూ.88(2 కేజీలు)రైతులు తమ పొలాల్లో తగినంత తేమ శాతం ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని తెలిపారు. రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తనాన్ని విత్తుకోవాలన్నారు. మండలంలో తగినన్ని విత్తన నిలువలు ఉన్నాయి. ఎక్కడా కూడా విత్తన కొరత లేదు.రైతుసోదరులు విత్తనాన్నిసద్వినియోగం చేసుకోగలరు ఉన్నారు. అనంతరంమండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారి అక్బర్‌బాషా చేతుల మీదగా కొర్ర విత్తనాన్ని పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో సాంబశివుడు, రైతు భరోసాకేంద్రంఇంచార్జీ, రామళ్లకోట, రైతులు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ పదవికి విజయ మనోహరి రాజీనామా

విశాలాంధ్ర-కర్నూలు: డీసీసీ బ్యాంక్ ఛైర్‌పర్సన్ పదవికి వైసీపీ నేత విజయ మనోహరి శనివారం రాజీనామా చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ అతి తక్కువకాలం తాను ఛైర్మన్‌గా పని చేశానని తెలిపారు. విధినిర్వహణలో భాగంగాతనకు సహాయ, సహకారాలు అందించిన బ్యాంకు అధికారులకు, సిబ్బందికి, ఉమ్మడి కర్నూలు జిల్లాలో 99 సహకార సంఘాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ప్రత్యేక అభినందనలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు :మంత్రాలయం ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డి నాల్గోసారి ఘన విజయం సాధించడంతో మండల పరిధిలోని నౌలేకల్ గ్రామ సర్పంచు పల్లవి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం వైసీపీ నేతలు హనుమప్ప, హనుమంతు, అంజినయ్య, వెంకటేష్, శరణప్పలు మంత్రాలయం మండలంలోని రాంపురంలోని ఆయన స్వగృహం నందు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బాలనాగిరెడ్డికి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

పత్రికాధిపతి రామోజీరావు మృతి రాష్ట్రానికి తీరని లోటు

విశాలాంధ్ర-హొళగుంద: ఈనాడు పత్రికాధిపతి రామోజీరావు మృతితో రాష్ట్రానికి తీరని లోటు జరిగిందని మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. టీడీపీ కార్యాలయంలో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి టీడీపీ నాయకులు ఘనంగా నివాళ్లర్పించారు. ఈనాడు పత్రికతో పాటు పలు సంస్థలను స్థాపించి, ప్రజల పక్షాన నిలబడ్డారని, ఎందరోకో ఉద్యోగ ఉపాధి కల్పించారని కొనియాడారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాగోడి రామ, మోయిన్, అల్తాఫ్, తిప్పన, సురేష్, గాదిలింగ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: ప్రముఖసీనియర్ నాయకులు ఈనాడు దినపత్రిక అధినేత రామోజీరావు మృతి నేటి యువతకు ఎంతో తీరని లోటని సీనియర్ పాత్రికేయులు అన్నారు.శనివారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి సీనియర్ పాత్రికేయులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రికారంగానికి రామోజీ రావు అహర్నిశలు కృషిచేసి వన్నె తీసుకొచ్చారని, ఆయన పత్రికా రంగంతో పాటు ఈనాడు టీవీ ఛానల్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి వాటి ద్వారా ప్రజలకు ఎంతో సమాచారాన్ని అందించి వేలాది మంది ప్రజల గుండెల్లో వెలుగులు నింపిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. రామోజీరావు అంటేనే నీతి నిజాయితీకి నిలువెత్తు దర్శనమిచ్చే వ్యక్తి అని, ఆయన రాసిన ప్రతిఅక్షరానికి ఎంతో విలువ ఉండేదని నేటి యువతకు రామోజీరావు ఎంతగానో ఆదర్శంగా నిలిచారని, ఆయన లేని లోటు ఎన్నడూ తీరనిదన్నారు.కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

మకుటం లేని మహారాజు రామోజీరావు మృతి బాధాకరం

వెల్దుర్తి: పాత్రికేయ రంగంలో మకుతంలేని మహారాజుగా ఈనాడు రామోజీరావు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక ఖ్యాతి గణించారని స్థానిక శంకర్ రెడ్డి టీడీపీ ఆఫీస్‌లో మండల టీడీపీ అధ్యక్షుడు బలరాం గౌడ్, రమ కాంత్ రెడ్డి స్పష్టం చేశారు. పత్రికాధిపతి రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి మృతిపట్ల సంతాపం ప్రకటించారు. తన పత్రిక ద్వారా అతి సామాన్యులకు కూడా రాజకీయాలను పరిచయం చేసిన వ్యక్తిగా మంచి పేరుసంపాదించిన రామోజీరావు ఆత్మకుశాంతి చేకూరాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామలకోట ఆచారి, నారాయణగౌడ్, రాఘవేంద్రగౌడ్, బజార్ తదితరులు పాల్గొన్నారు.